ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ మార్చి 23-వ తేదీ, ఆదివారము

ప్రజానగరం

శ్రీ ద్రోణంరాజు కృష్ణమోహన్

వ్యక్తి: (తిలుపుకొడుతూ) తిలుపు తియ్యండి...తిలుపు...తిలుపు

స్త్రీ: (లోపలి నుంచి) మా పార్టీ వాయుపుల చరిత్రలు శ్రద్ధగా చదువుతూంటే, తిలుపు తియ్యమంటా వేమిటికీ? విభవనొడవ...పో...పో

వ్యక్తి: అబ్బ! ...చలిపణి కొత్తిం చెప్తోంది...తిలుపుతియ్యండి కొత్త... మా చదువుకు అడ్డురాకు.

పురుషుడు: (లోపలనుంచి) నువ్వు ప్రజాసేవకుడివేవా... అయితే వె, తిలుపు తీస్తాం...

వ్యక్తి: అ! నేను ప్రజాసేవకుడనే...తియ్యండి.

పు: (తిలుపుతీసి) అలా మా గొప్ప కింద వొకమూల...ఎవరు నువ్వు?... బిదేశ గూఢచారిలాగ వున్నావే!

వ్యక్తి: (నణుకుతూ) అమ్మమ్మా!.. చెవుతా...చూడి... యీ వూరు కొచ్చు లెండి...చూడి...

స్త్రీ: ఓరి బూర్జువా!... ఇంకో వూరైతే యిక్కడి కెందుకొచ్చావు? (తీవ్రంగా) పని, పాట, లేదుగే దేశం తిరగటం ధనికవర్గ లక్షణం అని తెలియదూ? పుట్టినప్పటి నుంచి వొకే వూళ్ళో, వొకే వుద్యోగంలో పడి వుండాలని తెలియదూ?

వ్యక్తి: చెప్పేది వినండి...కొత్త...

స్త్రీ (ఆవేశంతో) ఏమిటి వినేది? ఐక్యతా వ్యతిరేకీ! ప్రజాద్రోహీ!... పోనీ, మా పార్టీ పేపరు ఎప్పుడైనా చదివావా? యువకుల సంఘంలో పని చేస్తున్నావా? కనీసం 'విప్లవశక్తి' పత్రిక అమ్ముతున్నావా? మా పార్టీని గురించి నీ అభిప్రాయ మేమిటి?

వ్యక్తి: తుమించండి...అంతా వు ద్రేకంతో, పిచ్చి ఆవేశంతో మాట్లాడతా రెందుకు?

పు: విచ్చిన్న కారుడా! పార్టీ నియమావళి ప్రకారం, ఆదేశం ప్రకారం మాట్లాడుతున్నాం. అంతే... (వ్యక్తి నవ్వుతాడు)

స్త్రీ: ఓరి, అభివృద్ధి నిరోధకా! నవ్వుతా వెందుకు? అది జమిందారులు పెట్టుబడిదారుల లక్షణమని తెలియదూ?

వ్య: మీ రుపయోగించే పదజాలం చూస్తే 'విప్లవశక్తి' బట్టీపట్టినట్టుంది! ఇదేమిటీ!...గోడలమీద యిలా రాశారేం?...సంతానం కంటే సంఘద్రోహులుగా పరిగణించబడతారా? ఎంత మూర్ఖం!

స్త్రీ: ఓరి అమెరికా కొత్తా!...మా పార్టీనే నిందిస్తున్నావా? సంతానం అనవసరమని ప్రస్తుతం మా పార్టీ నిచ్చితంగా నిర్ధరించింది. దాన్ని బట్టే, మా ప్రభుత్వం అవధికారంగా సంఘంచేత బహిష్కరింప జేయటానికి నిశ్చయించింది. సంతానం కన్నవారికి రేషన్ కార్డు లివ్వరు. బజారులో కొన్నే అభ్యుదయ కామునులైన మా శ్రామిక జీవులు ఆ బూర్జువావిజంట్ల మొహాల మీద వుమ్మేస్తారు...! అవసరమైతే, ఎవరిచేతికి గడియారం లేదేం?

యువకుడు: అది పెట్టుబడిదారుల లక్ష్యం. శ్రమిక జీవులకందుకో! ప్రభుత్వం ప్రతి విధిచివర వొక వాల్ క్లాక్ వుంచిందిగా, దానికోసం చిన్నగది కట్టించి ప్రత్యేకంగా.

వ్యక్తి: అయితే మాత్రం వుంటే తప్పా...పరలెండి, గాని...ఎక్కడా గ్రామఫోను పాటలుగాని, రేడియో పాటలు గాని వినిపించవేం బజార్లో?

యువకుడు: సమిష్టి రేడియో వుందిగా, పార్కులో...ఎవైనా రికార్డు వినాలనివుంటే, రేడియో స్టేషనుకు గాని, పార్టీ సభ్యులకుగాని తెలియజేస్తే, సాయంత్రంపూట పెడతారు. ఇక ప్రత్యేకంగా గ్రామఫోనెందుకు, ప్రతివాడికీ?

వ్యక్తి: చంపేస్తున్నారు నన్ను... పోనీ, స్వంతికాళ్లెక్కడా కదపవేం?

యువకుడు: మా ఆఫీసులో పని చేసే పన్నెండు మందికి వొక సమిష్టి కారు యిచ్చింది ప్రభుత్వం. ఎవరికవసరమొస్తే వాళ్ళుపయోగించుకోవచ్చు. అందరికీ గాని, ఏ రెండు కుటుంబాలకో గాని, వొకేసారి అవసరమొస్తే, వంటనే పార్టీ నిర్ణయిస్తుంది. ఎవరి అవసరం ముఖ్యమో. అవసరమైతే వే కారుపయోగించేది.

వ్యక్తి: అవసరం కోసమేవా? రోజూ మీభార్యతో గాని, తలిదండ్రులతో గాని, స్నేహితులతో గాని, షికారు వెళ్లరూ, బీచికి, పార్కులకి?

యువకుడు: ఛ. ఛ: షికార్లే భార్యతో! భవవిహారం కొయాన్ని రేకెత్తిస్తుందని మూర్ఖ నిర్ణయించింది. అందుకని ఆటువంటి పిచ్చిపనులు చేయం. 'స్నేహితుల'ని ప్రత్యేకంగా వుండటానికి వీల్లేదు. ప్రజలంతా వొకరికొకరు స్నేహితులే, పార్టీ నియమావళి ప్రకారం.

వ్యక్తి: చాలా దివ్యంగావున్నాయి తమ సిద్ధాంతాలు, యిక చాలుగాని, కాస్త రైలెన్నింటలో చెప్పండి 'సమిష్టి వగరానికి.'

యువకుడు: నీమొదను ఆపలేమన్ చేయించాలి. రైలేమిటి, నీమొహం! ఎందుకు రైలు? కేవలం పరుగులరవాణాకోసమే గూడ్సురైళ్లు నడుస్తాయి. ప్రయాణాలు చేయటం, పెట్టుబడిదార్ల, వాళ్ల ఏజెంట్ల లక్షణం' అనిరైల్లో దూజలేదూ నువ్వు?

వ్యక్తి: మీరు మాస్తే, మానవజాతిని తిరిగి అవాది స్థితిలోకి తీసుకెడుతున్నట్టు తోస్తోంది. ఇది మనుష్యులు నివసించే దేశం కాదనుకుంటా. ఇది వొక జీవన్మృతుల శ్మశానం (అని పుర్రకంతో అని వెళిపోతాడు).

యువకుడు: ఓరి, అమెరికా ఏజంటా! నీపని పట్టిస్తాయిప్పుడే, "ప్రజాపోలీస్", "ప్రజాపోలీస్", 'పట్టుకోండి, పట్టుకోండి', అమెరికా ఏజంటు యిదుగో, పట్టుకోండి, పట్టుకోండి" (అని అరుస్తూ వ్యక్తిని వెంబడిస్తాడు. ప్రజలు, ప్రజాపోలీసులు తుపాకులు కొలుస్తూ పరుగెత్తుతూ వుంటారు వ్యక్తి వెంబడి. తుపాకుల ధ్వని.]

అజ్ఞానం

శ్రీ రావెళ్ల హనుమంతరావు

పెరుగుతూన్న కొద్దీ భార్యా కమలం అందవిహీనురాలు గాను బలహీనురాలు గాను తయారవుతోంది.

కమలం చదువుకున్నది గూడా సామాన్యపు చదువే అయినా! అన్ని విధాలా మోహనరావుకు అనుకూలవతి అయిన భార్యగానే పేరు దెచ్చుకొంది. ఇరుగు పొరుగుల వారితో ఎలాంటి పేచీలేకుండగా కలసిమెలసి వుండడం. పున్న దానిలో సంసారాన్ని గుట్టుగా జరుపుకోవడం అన్ని విధాలా ఉత్తమస్త్రీయని-గుణవతియని పేరును దెచ్చుకొంది.

పిల్లల సంఖ్య పెరుగుతూండడం వలన ఆమె పూర్తిగా బలహీనురాలైంది. నల్లబడిపోయింది గూడాను. పెళ్లినాడుజూసి, తిరిగి ఇప్పుడు జూసినవారెవ్వరు ఆమెను ఏమాత్రం గూడా అవవాలు పట్టలేక పోతూన్నారు. చిన్న చిన్న సంసారాల్లో తి నేందుకు అనుభవం తక్కువ. పిల్లలెక్కువ అయినప్పుడు ఈ మాత్రం తప్పకుండగా జరుగుతూనే వుంటుంది.

పిల్లలు ఎక్కువ గావడం-కమలం అందవిహీనురాలుగాను, బలహీనురాలుగాను తయారుగావడం-గృహంలో అర్థిరంగా ఖర్చులు అధికం గావడం వీటన్నింటినీ మోహనరావు జాగ్రత్తగానే పరిశీలించుతున్నాడు. ఇంటిచాకిరీ చేసుకోవడం పిల్లలకు నీళ్లూ-పాలూ జాగుకోవడం కార్యక్రమాలతో నిముషంగూడా తీరుబడి లేకుండగా కమల పడుతూన్న బాధలు అతన్ని కకావికలు గావించుతున్నాయి. ప్రతినిత్యమూ ఇలాంటి సంఘటనలనేకం జరుగుతూండడంతో మోహనరావుకు రకరకాల ఆలోచనలు గల్గుతూన్నాయి.

జరిగింది మేమో జరిగిపోయింది ఇకముందైనా పిల్లలు పుట్టకుండగా జేసుకోవాలనేదే అతని ప్రధానమైన ఆలోచన. దీనికి మార్గాలన్వేషించడం కొరకు కృషి ప్రారంభించాడు. ఏ విధానంద్వారా సంతానం గలుగకుండగా జేసుకోవచ్చును? తీరుబడి వున్నప్పుడల్లా యీ విషయాన్ని గురించి ఆలోచించుతూనే వుండేవాడు. అప్పుడప్పుడు కమలతో సంప్రదించేవాడు గూడాను. అడిగితే ఆమె ఏమి చెప్పగల్గుతుంది. మీ ఇష్టం అన్నీ మీరే ఆలోచించమని జవాబు చెప్పేది.

సంతానం గలుగకుండగా జేసుకొనేందుకు కృత్రిమ విధానాలవలంబించే దానికంటే! మహాత్మాగాంధీగారు చెప్పినట్లు సంతానం అవసరం లేదనుకున్నప్పుడు బ్రహ్మచర్యం ఉత్తమ మనుకున్నాడు. ఈ విధానాన్ని అవలంబించితే తన గృహంలో నున్న సంతానం పెరుగుదల అనేక్లిష్ట సమస్య పరిష్కారమై పోవడమే గాక మహాత్మాగాంధీకి నిజమైన శిష్యుడుగా వెలుగొందివచ్చునని గూడా మోహనరావు ఆలోచించుకొన్నాడు.

రెండు విధాలా ఫలితాన్నిచ్చేట్లుగాను, సూక్ష్మంలో మోక్షం గల్గేట్లుగాను, సంతానాభివృద్ధి సమస్య తీరిపోయేట్లుగానూ ఆలోచించగల శక్తి గల్గినందులకు తనను తానే లోతుగా తెగపొగుడుకున్నాడు. ఇంతితే

(6-వ పేజీ చూడుము)

మానవనిభవిష్యత్

శ్రీ టి. యన్. సప్రూ

(గత సంచిక తరువాయి)

ప్రస్తుతం, ప్రపంచం, రెండు కూటాలుగా విడిపోయి వుంది-రష్యా కూటమి, పశ్చిమరాజ్యాల కూటమి. ఈ రెండు కూటములూ పరస్పర విరుద్ధములైన అభిప్రాయాలతో నడుస్తున్నయ్. కమ్యూనిజంలో వ్యక్తి స్వాతంత్ర్యానికి తావులేదు. వ్యక్తిగతి ఆస్తులుగాని, పోటీ వ్యాపారంగాని వుండకూడదు. ఒకేఒక ఆర్థిక విధానం గల వర్గరహిత సమాజమై వుండాలి; ఉత్పత్తులూ, పంపకంకూడా ప్రభుత్వం స్వయంగా నిర్వహించాలి; వ్యక్తియొక్క ప్రయోజనాలూ, ప్రభుత్వం యొక్క ప్రయోజనాలూ ఒకటే కావటంచేత, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షముంటూ వుండనక్కర్లేదంటున్నారు. అల్లాంటి సమాజం యేర్పడాలంటే, ప్రపంచ విప్లవం ద్వారా యేర్పడాలనిపిస్తేగాని మరొక విధానంద్వారా యేర్పాటుచేయటానికి వీల్లేదని కమ్యూనిస్టుల వాదం. మార్క్సోఅధిరాత్యీయ క్రమంద వడిచేటటువంటి అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రభుత్వం యేర్పాటయితే తేలిప్పు ప్రపంచానికి శాంతి లభించదని వారి అభిప్రాయం. దీనినిబట్టి ప్రభుత్వ ప్రయోజనం పరమ లక్ష్యంగా ప్రతివ్యక్తీ వ్యవహరించాలి.

పశ్చిమరాజ్యాల వైఖరి యింగుకు సాంతం వ్యతిరేకంగావుంది. వ్యక్తిగతి స్వాతంత్ర్యంద్వారా సే, ఆర్థిక సామాజిక సమానత్వాలను సాధించగలమని విశ్వసించుతున్నారు.

ఈ "వ్యక్తిత్వం" అనే పదానికిగల అర్థం, పోమలిజంయొక్క ప్రభావం వల్ల అనేక మార్పులు పొందింది. 19వ శతాబ్దంలో మిల్ వ్యక్తుల చర్యలను, ఇతరులకు ప్రమేయం లేనివి, ఇతరుల ప్రమేయం కలవి, అని రెండుగా విభజించాడు. ప్రభుత్వం గనుక వ్యక్తిగతి వ్యవహారంలో వీలైనంత తక్కువ జోక్యం కల్పించుకోగలిగితే, వ్యక్తులకు యెక్కువ సుఖంగా వుంటుంద" ని అభిప్రాయపడ్డాడు. వ్యక్తికి తనఆస్తి తనఅనుభవించే అధికారంవుండాలి; తన అభిప్రాయాలను తానువెల్లడించే స్వాతంత్ర్యం వుండాలి. తనిష్టమువచ్చినట్టు తానుచరించే స్వాతంత్ర్యం ఉండాలి.

హెర్బర్టు స్పెన్సర్ ఇంకొకమెట్టు ముందుకుపోయి, డార్విన్ పరిణామవాదాన్ని పురస్కరించుకుని, జీవితపరిణామానికి సంబంధించిన మరికొన్ని అభిప్రాయాలను కూడా చొప్పించాడు. ఆయన పరస్పర విరుద్ధములైన రెండు అభిప్రాయాలను వెల్లడించాడు. ప్రభుత్వం మానవపరిణామాన్ని అరికట్టుతుందని ఒకవేపున వాదుతూ, దానికి వ్యతిరేకంగా, మానవసంఘానికి సమష్టిస్వభావం వుంద నేభావాన్ని ఆమోదించాడు. అంతేగాదు, ఆసమిష్టి సమాజంలో ఎవరికైనా తమభాధ్యతను తాము సక్రమంగా నిర్వహించలేని వారుంటే, సమిష్టి శ్రేయస్సుకోసం అలాంటివారిని తుడిచిపెయ్యాలన్నాడు. బలవంతులు అలాంటి బలహీనులను పరిహరించి పోషించవలసిన బాధ్యతే యేమీ లేదన్నాడు. జీవనసంగ్రామంలో అలాంటివారంతా నశించిపోతే నేగాని మానవాభివృద్ధి సిద్ధించదనిఆయన విశ్వాసం. అందుచేతనే ఆయన ప్రభుత్వం బీదలకు చేస్తూవుండే పనులను బీదల సమష్టిప్రయత్నాలనూ ఖండించాడు. ఇది బహుశ్యూర్యమైన వ్యక్తిత్వవాదంగనుక సాంఘికదృష్టిగల ప్రజలు ఆమోదాన్ని పొందలేకపోయింది. ఈ వాదం బలవంతులు బలహీనుల్ని పీడించటానికి బాగాపనికివస్తుంది. ముఖ్యంగా ఆర్థికరంగంలో ఇది అనేక పరమకిరాతకపరిణామాలకు దారితీస్తుంది.

తొంతొం, మరొక అవకతవకసిద్ధాంతాన్ని: 'మానవులలో స్వాభిలాష స్వతసిద్ధం గనక ప్రభుత్వం, ఎలాంటి జోక్యమూ కలుగచేసుకోకుండా ఇష్టం వచ్చినట్టు వ్యవహరించ నియ్యాలి' అంటూలేవదీసి, నేటి ఆర్థికదుస్థితుల కన్నిటికీ కారణభూతుడయ్యాడు. ఈ కారణాలవల్ల, నాయకత్వంలో వున్నవారు ఏవిధమైన అదుపూ, ఆజ్ఞాలేకుండా యిష్టంవచ్చినట్టు పరస్పరం పోరాడుకుని యేవో నిర్ణయాలకు వస్తే ప్రజలువాటిని శిరసావహించగల స్థితి తప్పింది. ఇందు చేతనే స్వేచ్ఛావ్యాపార సిద్ధాంతం అపజయాన్ని పొంది అనేక రకాల సోషలిస్టుసిద్ధాంతాలు ప్రభవించినై.

పరిస్థితుల దృష్ట్యానే కొత్తరకం వ్యక్తిత్వవాదం బయలుదేరింది. ఈ అధునాతన వ్యక్తిత్వ వాదానికి ప్రాచీన వ్యక్తిత్వవాదానికి ప్రధాన ప్రాతిపదికలోనే తేడావుంది. ప్రాచీనవాదం వ్యక్తిని ప్రాథమికాంకంగా పరిగణించుతుంది. అధునాతనవాదం, రాజకీయాలకు సంబంధించి నంతవరకూ వర్గాన్ని ప్రాథమికాంకంగా పరగణించాలంటుంది. ఈ అధునాతనవాదం ప్రబలటానికి రెండు కారణాలు ఉన్నయ్. ప్రాచీనవాదం (1) యజమానుల ఆర్థిక పీడననుంచి వ్యక్తులను రక్షించలేకపోవటం. (2) అధికసంఖ్యాకుల పోటువల్ల ఏర్పడిన ప్రభుత్వాలవత్తిడినుంచి అల్పసంఖ్యాకులైన వ్యక్తులను రక్షించలేకపోవటం.

'మానవజాతికి సామాజిక జీవితాభిలాష సహజం గా వుంది. ఆర్థిక ప్రయోజనాభిలాషకూ ఇందుకు దోహదంగా వుంది. ఇది జాతీయ, సైనికరంగ కుంచితావధులనన్నిటినీ ఛేదించుకుని ఏకైక మానవ సంఘంగా పరిణమించగల అవకాశాలుకూడా వున్నయ్' అన్నాడు వార్మక్ ఎంజల్. 'పరస్పరం పోటీ పడుతూన్న ప్రభుత్వాలు ఉన్న సమస్యల కన్నిటికి తిప్పడం కారణాలు కల్పించి ప్రజలలో విషప్రచారాలు చేస్తున్నారు. ఆనారోగ్యకరమైన జాతి విద్వేషాలను రెచ్చగొట్టి కలహాలు పెంచుతున్నారు' అన్నాడు. మాక్స్లుగా చెప్పాలంటే: ఒక అంతర్జాతీయ మహాసామ్రాజ్యం ఏర్పడి దాల్లో ఈ జాతీయ ప్రభుత్వాలన్నీ విలీనమైపోయే రుదినంకోసం ఆయన యెదురుచూస్తున్నాడు.

"దిగ్రేట్ సొసైటీ" అనే గ్రంథంలో వాలెస్ మరొక యథార్థమైన వాక్యం వ్రాశారు:

'ఉత్పత్తి వ్యవస్థ ప్రభుత్వాయత్తమైనంతేమాత్రంచేత, ప్రజలకు ఆర్థిక సమానత్వం సిద్ధించదు. ఆ ప్రభుత్వంలోనివారు ప్రజలకు పరిధైన ప్రాతినిధ్యం వహించగలవారై వుండాలి."

పార్లమెంటరీ విధానంలో ప్రభుత్వం యేర్పడటం అసంభవమని ఆయన అభిప్రాయం. ప్రభుత్వ ఆజమాయిషీలోనూ, ప్రభుత్వయంత్రాంగంద్వారానూ ప్రాంతీయ నియోజకవర్గాల ప్రాతిపదికమీద జరిగే ఎన్నికలవల్ల పరిధైన ప్రజా ప్రతినిధులు అధికారంలోకి రావటం అసంభవమని ఆయన అభిప్రాయం. అనేక విషప్రచారాలు కారణంగా ప్రజలు పరిధైన వ్యక్తులను ఎన్నుకోలేక పోతున్నారు. ఈ దుస్థితి అధిగమించటానికి ఆయన ఒక సూచన చేశారు: ప్రాంతీయ నియోజకవర్గాల ప్రాతిపదికమీద యేర్పడ్డ దేశపు సభే వుంటూ, స్త్రీ తిపరి నియోజకవర్గాల ప్రాతిపదికద్వారా ఎన్నికైన యొకసభ వుండాలన్నాడు. ఇది గాక ఆయన మరొక ప్రతిపాదనకూడా చేశాడు: ఆయా కార్యక్రమాలు నిర్వహించటానికి ప్రాంతీయ పద్ధతిని ఎన్నికైన స్థానిక మండలులుండాలనీ, వాటిలోఆయా వృత్తి సంఘాలవల్ల నియమితులైన సభ్యులు కొందరుండాలనీ సూచించాడు. ఈ ప్రతిపాదనలను పరిశీలించితే, అధికసంఖ్యాక పరిపాలన వల్ల కలుగుతున్న కీరాతాల నుంచి, వ్యక్తిని రక్షించటం ఆయన పరమావయమైనట్టు కనుపించుతుంది. ప్రభుత్వంవల్ల వచ్చే వత్తిడికంటే అధికసంఖ్యాక నిరంకుశం భయంకరమైనదని ఆయన అభిప్రాయం.

ఈ సిద్ధాంతాలన్నీ వ్యక్తిరక్షణ ప్రధానాశయంగా పెంపొందినవే. నేటి శ్రేయోరాజ్య భావం ఈ అభిప్రాయాలన్నిటిని లయించుకున్న సమగ్ర పరిణామమే. దీన్నిబట్టి ఆర్థిక వ్యాపారరంగాలలో ప్రభుత్వజోక్యం వుండరాదనేది వాటి వ్యర్థవాదమని తేలిపోతోంది. అలాంటి ప్రయత్నాలేవీ కొనసాగేవి కావు. మానవజాతి ఆర్థికంగా అనేక కష్టనష్టాలను ఓర్చి విసికి వేసారివుంది. రాజకీయవేత్తలూ, వైజ్ఞానిక వేత్తలు కలిగించిన వైతన్యంతో ఆవేశపరులై వున్నారు; ఏదోరకంగా ముందడుగు వేయవలసిన తప్పనిసరి పరిస్థితి యేర్పడివుంది.

మానవుడు సైతికంగా పైకిరాలేనంతవరకు సుఖాస్పదమైన సమాజం యేర్పడటం అసంభవం. ఈపరిస్థితిలో పెట్టుబడి విధానానికీ, సోషలిస్టు సిద్ధాంతానికీ మధ్యేమార్గం మహాత్ముడు సూచించిన ఆర్థికవిధానం, ప్రపంచానికి చుట్టుకున్న ఆర్థికమైన యీతిబాధలు తొలగించటానికి అనువుగా వుంది. యంత్రాలు పనికిరావనే విషయంలో ఆయనతో మనం ఏకీభవించలేక పోయినా, ఆయన సూచించిన రెండు అభిప్రాయములు గమనార్హములుగా వున్నయ్.

(1) ఆర్థికరంగంలో కార్మికులు, పెట్టుబడి రెండు సమాన ప్రాధాన్యతి గలవి.

(2) యుక్తమైన అవధిని ప్రైవేటు పెట్టుబడిదార్లుండాలి. ఈ రెండు వ్యాఖ్యానాలను ప్రపంచం గుర్తించవలసి వుంటుంది.

పోమలిజం జయాపజయాలు మానవుని సైతికస్తోమతిమీద ఆధారపడి వున్నయ్. మంచితనంవుంటే, తన పొలాలు తాను చూసుకోకుండా నలుగురితో కలిసి పనిచేసే యితరులకు తోడ్పడగలుగుతాడు. దుష్టుడైతే సోషలిస్టు వ్యవస్థ భగ్నమై పోగూడుకుంటుంది. మనలో అజ్ఞానం ప్రబలితే, మనం తిరిగి సర్వనాశనం చేసేసుకుంటాం. లేదా వెనక్కు అంధకారంలో మృగస్వభావంలోకి నడుస్తాం.

సోషలిజం ఒక మతం, ఒక సంస్కృతి అది పెరిగి పెంపొందటానికి వ్యవధి అవసరం. బలవంతుల సోషలిస్టు వ్యవస్థను ప్రపంచంలోనుండి రద్దులచినవారు అంయవల్ల కలిగే పాశకభావాలకు గమనించవలసి వుంటుంది. అందుకు తగిన విజ్ఞానసంపద లేని ప్రజలకు ఈ వ్యవస్థను రుద్దితే, ఉన్న చిక్కులగాక అనేక యితర సమస్యలు సంప్రాప్తించుతై. ప్రపంచ ప్రభుత్వాన్ని నెలకొల్పి, దాని అధిపత్యంలో ప్రపంచాని కంతటికీ ఒకే ఒక సమ ఆర్థిక విధానం నిర్మించగల మనుకోవటం వ్యర్థప్రయత్నం కాని, శక్తిమైన మానవసమాజాన్ని నిర్మించటానికి మనం తీవ్రంగా కృషి చెయ్యాలి.

ఇలాంటి సమాజసిద్ధికి ఆశాశిఖరాయిప్పుడు ఐక్యరాజ్యసమితి కనుపించుతోంది. ఇది ఏ నిర్మయాన్నీ బలయుతంగా అమలుజరపలేని బలహీనమైన సంస్థకావచ్చు. కాని విభిన్న దృక్పథాలు కల వివిధ దేశాలు పరస్పరం ఒకరి నొకరు అవగతం చేసుకోవటానికి వీలైన రంగంగా వుంది. రాజకీయ పత్రికలు తెగించి తిప్పుతోన్న కొక్కగల అవకాశం చాలావరకు తగ్గిపోయింది. మానవ జీవితం, అభివృద్ధి క్రమంలో యెడతెగని నిరంతర పరిణామం అచిరకాలంలోనే సుఖాస్పదమైన ప్రపంచాన్ని నిర్మించుకోగలమని ఆశించుదాం.

—మాడరన్ రివ్యూ.

ఆంధ్రపత్రిక

నందన ఉగాది సంచిక

శ్రీయుతులు, వేలూరి శివరామశాస్త్రిగారు, నేలటూరి వెంకటరమణయ్యగారు, మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, నిడదవోలు వెంకటరావుగారు, కుంచారి ఈశ్వరదత్తుగారు, ఎం. ఎన్. రాయ్‌గారు, మొదలగు సుప్రసిద్ధ రచయితల అమూల్యవ్యాసములు, ప్రశస్తమైన కథలు, నవీన చిత్రకారుల ఉత్తమ త్రివర్ణచిత్రములు, తదితర ఛాయాచిత్రములు కలిగి నూరేళ్ళనాటి తెలుగు సాంప్రదాయపు ముఖచిత్రముతో నంచిక సర్వాంగ సుందరముగ వెలువడుచున్నది. నందన సంవత్సర పంచాంగముతో నంచిక డెమ్మి క్వార్టర్ సైజులో 250 పుటలు మించిఉన్నది.

వెల రు. 2 లు మాత్రమే

మీ సమీపమున గల 'ఆంధ్రపత్రిక' ఏజంటువద్దగాని మాకు గానివ్రాసి వెంటనే మీ ప్రతిని రిజర్వుచేసికొనండి.

పోస్టుద్వారా పంపుటకు ప్యాకింగు, పోస్టేజీలకు అ. 9 లు. అదనము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.



చిన్న మాడల్ - మాయని తుక్కు రేను, గొలుసుతో రు. 179
పెద్దమాడల్ - దీనితో రు. 168
14 క్యా. సాలిడ్ గోల్డు తోలు పట్టా రు. 470

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ఆఫీసులోను బ్యాంకు బ్రాంచీలలోను ఇవ్వబడు సీజన్ డిపాజిట్లు మూడు నుండి ఆరునెలలవరకు రు 5,000/-లు అంతకు పైమొత్తములు దినవారీ వడ్డీరేట్లకు తీసుకొనబడును.

3 & 4 నెలలకు	నం. 1-కి 2½%
5 నెలలకు	,, 2¾%
6 నెలలకు	,, 3%

(అట్టి డిపాజిట్లు 1952 సెప్టెంబరు 30-వ తేదీ తరువాతి నిలవయుండనీయబడవు.)

(బోర్డువారి అనుమతిని)

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి

రు. 1-14-0 లు మాత్రమే పెట్టుబడి పెట్టి రు. 1024/-లు సంపాదించండి

వివరములకు వ్రాయండి:

ఇండియన్ నేషనల్ పాలిసీ కంపెనీ
(Money Circulating Scheme)

పో. బా. నం. 889 జి. పి. ఓ. కలకత్తా 1,
స్థాపితము — 1935

ఇండియాలో ఇటువంటి కంపెనీలలో ఇదే మొదటిది. స్థాపింపబడినప్పటినుండీ ఈ కంపెనీ ఎక్కువపేరు ప్రఖ్యాతులతో ప్రజలకు సేవ చేయుచున్నది.

ది సింగరేణి కొలియరీస్ కంపెనీ, లిమిటెడ్.

మా భాగాదార్లకు తెలియజేయునిమిత్తము ది. 1-4-52 మొదలు, పిట్ వద్ద రైల్వే వయిటు, సెస్సులు చేరకుండను. బ్రోకరేజి ఛార్జీలు చేరియును. మా వివిధమైన గ్రేడ్ల రాతిసలొగ్గు ధరలు దిగువ వివరించుచున్నాము.

కాండ్ మరియు సెపరేటర్ నట్‌కోల్	టన్ను 1-కి	ఐజి.	రు.	22-14-0
చితుక గొట్టబడిన కాండ్‌కోల్	,,	,,	,,	28-6-0
రన్ ఆఫ్ మైన్‌కోల్	,,	,,	,,	22-6-0
నం. 2 కోల్	,,	,,	,,	21-14-0
నట్‌కోల్	,,	,,	,,	21-6-0
బ్లాక్‌కోల్	,,	,,	,,	20-14-0

మా సరఫరాలు ముందుగా డబ్బు చెల్లించుట:

భాగాదార్లు మాకు ముందుగా చెల్లించుటకుబదులు డెల్ క్రెడెరి (Del Credere) ఏజంటుయొక్క నర్వీసులను పొందదలచినచో. వారు వారి డెల్ క్రెడెరి ఏజంటుకు టన్ను 1-కి రు.1/- మించకుండ సూర్చార్జ్‌ను అదనముగ చెల్లించవలసి యుండును.

ప్రభుత్వమునకు సవ్వయి ఇవ్వవలసిన సరఫరాలమేదనే సాగించుచుండెదము.

ది సింగరేణి కొలియరీస్ కంపెనీ లిమిటెడ్,
ఇండస్ట్రియల్ ట్రస్టుభవనము, కు గాను, తిరపుపు,
ఆర్. ద్వారకా సెక్‌షాద్,
కార్యదర్శి.

కాశ్మీర్
అన్నిరకములకు రియోటు ప్రైసులు
గిరిజా & కో. రాజమండ్రి

సోదరులు వారి
సోదరీ సంస్థ

సి. జే. పేత్,
ఇందరువిధి, మద్రాసు 2.

బహిష్టు ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా, "మంజరి రేవని"ని ఉపయోగిస్తే, 24 గంటలలో విరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చును. అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు క్రాని ఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్. గ్యారంటీడ్ రు. 6-0-0.

"దంపత్-సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది. విరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది. రు. 6-0-0 తాత్కాలిక గుణమిచ్చేది రు. 3-0-0.

వి. పి. ఖర్చు 14 అణాలు ప్రత్యేకం

శక్తి "మదన విలాస్ రసాయన్" నిర్వీర్యతనము, నరాల దౌర్బల్యం, శక్తి హీనత, మందగొడ్డుతనం మున్నగు వాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది. 7 రోజులు ఉపయోగిస్తేచాలు, దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 3-0-0.

బాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

KAVIRAJ C. KABYATIRTHA
701 cornwallis street. Calcutta-6.

వింకోలా

విశిష్టమైన క్షాధి తదుపాతము, గర్భకోశయందుకు, రక్త హీనతయందుకు, ప్రసవమైన తదుపాతము, నరములు ఆశోరము లేక పోతుటవలన కలుగు కొరతయందుకు, మెదడుకు ఎక్కువ అలసట కలిగినప్పుడుకు—తిరిగి యిస్తాత్రశ్రారమగా ఆరోగ్యము కలిగించును.

బహుమతి రు. 500
(గవర్నమెంటు రిజిష్టర్డు)
పిల్ల వెంద్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా సువాసనగల "మన మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరిసివుంటే ఒక సీసా రూ. 3-8-0, 3 సీసాలు రూ. 9-0-0 పగలు నెరిసివుంటే, ఒకసీసా రు 5-0-0 3 సీసాలు రూ. 12/- పూర్తిగా నెరిసి వుంటే ఒకసీసా 7/- 3 సీసాలు రూ. 18/- ఇది పనిచేయదని నిరూపించిన రూ. 500/-

INDRA LABORATORIES.
(18) P.o.RajDhanwar (H.Bagh)

గనోక్వెల్
అన్ని సెగలకు గంపలలో గుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
(స్థాపితము : డిశంబరు, 1911.)
"భారతదేశపు మిక్కిలి పెద్ద జాయింటు స్టాకు బ్యాంకు"
మా సులోం సేవింగ్స్ సేఫ్ అక్కౌంట్లు అపూర్వమైన సౌకర్యములనిచ్చును.
పూర్తి వివరములకు మా దక్షిణ భారత బ్రాంచీలకు దేనికైనను వ్రాయండి.
దక్షిణ భారత బ్రాంచీలు :
మద్రాసు, అలప్పి, అల్వాయి, అంబాసముద్రం, బెంగుళూరు, బెంగుళూరు కంటోన్మెంటు, బళ్లారి, విజయవాడ, భీమవరం, కన్నూరు, చిదంబరం, కైలాబజారు (మద్రాసు), కాకినాడ, కొచ్చిన్, కోయంబత్తూరు, కూనూరు, కడప, దేవంగిరి, డోన్ ((డోణ పురం), దిండిగల్, ఏలూరు, ఎర్నాకులం, ఈరోడ్, గుల్బర్గా, గుంటకల్.గుంటూరు, కరూర్. కొటాయం, కొడ్డూర్, కోవిల్‌పట్టి, కొజికోడి, కుంభకోణం, కర్నూలు, మద్రాసు, మధురై. మంగళూరు, మౌంట్‌రోడ్ (మద్రాసు), మైలాపూరు (మద్రాసు). నంద్యాల, పొల్లాచ్చి, పన్‌రొటి, క్విలన్, రాజమండ్రి, రాజపాలయం (రామనాడ్ జిల్లా), సేలం, సాతూరు, తాడేపల్లిగూడెం, తాడిపత్రి, తంజావూరు, తేణి. తిరువల్వేలి టౌన్, తిరువల్వేలి జంక్షన్, తిరువూర్, తిరువారూర్, తిరుచిరాప్పల్లి, త్రిచూర్. ట్యూటికారిన్, ఉడుమలపేట, వెలూరు, విరుదునగర్.
బ్యాంకుయొక్క సర్క్యులేటింగ్ కంపెనీ ఎగ్జిక్యూటర్ మరియు ట్రస్టీవ్యాపారమును చేయును.
C B Z—3.

శతమూలికాదిలేహ్యము
40. తు-రు. 18-0-0.
లోహాభ్రకసింధూరముతో; 5 భస్మాలతో తయారుచేయబడినది
ఈ లేహ్యము స్త్రీపురుషాదుల సమస్త సుఖవ్యాధులవలన కలుగు బాధలను శరీరమున బయలుదేరు పొడలు, మచ్చలు; 20 మేహములను; 18 కుష్ఠువులను, స్త్రీల ఋతుశూల, కుసుమలు, నష్టసంతానము మాన్పి, చక్కని సంతానము కలుగజేయును.
శ్రీ భుజంగరాడ్వైద్యశాల, తాళ్లరేవు, తూ. గో. జిల్లా.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

మార్చి 23 వ తేదీ మొదలు
29 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి-బుధ-గురువులు (మీనం) కుజుడు (తుల) శుక్ర రాహువులు (కుంభం) శని (కన్య) చంద్రుడు (కుంభ, మీన, మేష, వృషభాల్లో.)

రాశ్యంతర గ్రహయోగములు

24. శుక్ర హోర్షల్ (నవపంచమం) 25. కుజ 26. బుధ (వక్రం). 26. శుక్ర-శని (షడాష్టకం)

ఉగాది

26-తేదీ బుధవారం చాంద్రమాన సంవత్సరాది. ఉగాది పండుగ.

ఉదయం 7 గంటలు మీద 7½ గం॥ లకు మూతన లెక్కలు ఉంచుటకు శుభం.

మార్కెట్టు మార్పులూ

24 మొదలు 28 వరకు చెండి-బంగారాలూ-వాటాలూ-రసవస్తువులూ - తేజీలో యుంటవి.

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వపాదం)

ఈవారంలో మీవృత్తి యుద్యమ ప్రయత్నాలు సుముఖంగా యుంటవి. గౌరవముగల ధనవంతులు సహాయం కలుగుతుంది. కోర్టుకచేరీ వ్యవహారాలు అనుకున్నంత త్వరగా తేలవు. ఆప్తులనుండి ఎదురుచూచే వార్తలు మరికొంత తొందర కలిగించ కలవు. ఆరోగ్యవిషయమై కొంత శ్రద్ధ వహించవలసి యుంటుంది. ఉష్ణాదికం, పురుషులూ, నొప్పులతో బాధకలిగే సూచనలున్నవి. ప్రయాణానికి-పరిష్కారాలకూ-నూతన యత్నానికి 23-24-28 అనుకూలం.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో వృత్తి యుద్యమాల్లో కార్యక్రమం బద్ధకంతో ప్రారంభం అవుతుంది. కాని 28 ఉదయం లోపుగా వ్యాపారం పెట్టుబడుల్లో లాభం కలుగుతుంది. రాదని నిరాశ కలిగిన ప్రదేశంలోనుండి కూడా డబ్బు చేతికి వస్తుంది. కాని ఆప్తులూ-బంధువులతో భేదాభిప్రాయాలు కలుగుతవి. ఆరోగ్యం గత వారంలోకన్న మేలుగా యుంటుంది. ఉద్యోగ వృత్తులలో మార్పులకు ప్రయత్నాలకూ - పెట్టుబడులకూ ప్రయాణ పరిష్కారాలకూ 24-25-27 అనుకూలం.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్రా పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 23, 24, 29 ల్లో గ్రహబలం మీకు అంతి అనుకూలంగా లేదు. ఇరుగుపొరుగుతో కలహాలూ అశాంతికరమైన సంఘటనలూ కలుగుతవి. 26, 27 ల్లో స్త్రీరాస్తి సంబంధమైన వ్యవహారాల్లో అనుకూలతే కలుగుతుంది. 25 ప్రయాణానికి 28, 29 పరిష్కారాలకూ పెట్టుబడులకూ అనుకూలం. ఇతరుల వ్యవహారాల్లో ప్రవేశించడంవల్ల స్వకార్యాలు కొంతవరకు బహుతవి. 25 శుక్రవారం. 24 ఆరోగ్యభంగం.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో 27 ఉదయం వరకూ వృత్తిఉద్యమాలలో కొత్తచిక్కులు ఏర్పడే సూచనలున్నవి. వ్యాపార స్పెక్యులేషన్లలో ఆశాభంగం కలుగుతుంది. చిట్టాలూ, రేసులూ మానుకొనడం యుక్తమం. 28, 29 ల్లో ప్రయాణం లభిస్తుంది. గౌరవస్తులైన మిత్రులను కలుస్తారు. పరిష్కారాలూ పెటుబడులూ పై వారంలోనికి మార్చుకొనండి. ప్రథమంలో పనుకబడిన కార్యక్రమాన్ని వారాంతానికి ముగించ కలుగుతారు.

సింహం (మ ఖ, పు బ్బ, ఉ త్తర 1 వ పాదం)

ఈ వారంలో 23, 24 ల్లో శ్రమతో కూడిన ప్రయాణం బాధపరుతుంది. ఆప్తులూ, బంధువులూ, రాజపరులవల్ల ఖర్చులు పెరుగుతవి. 25, 26, 27 లో వ్యాపారవృత్తుల్లో ఆశాభంగం ఎక్కువగ పరిపడనివారివద్దకు వెళ్లవలసివస్తుంది. భాగ్యాతిగల యితరుల వ్యవహారాలలో ప్రవేశించవద్దు. 28 ఆరోగ్యం పరిగాయుండేదు. మొత్తం మీద ఆరోగ్యం ఉద్యోగ నౌకరీలలో కొంత జాగ్రత్తి తప్పదు. పరిష్కారాలూ, పెట్టుబడులూ ఈ వారంలో ఆపండి.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో ముఖ్యగ్రహబలం మీకూ 27 ఉదయం వరకూ బాగా యుండి. ఆలోపుగా ప్రయాణం పరిష్కారాలూ ముఖ్య కార్యక్రమం ముగించుకొనవలెం అవసరం. 27,28 ల్లో కష్టనష్టాలు మనస్సులోదూరి యితర వ్యవహారాలలో ఆలస్యం భారపాట్లూ ఎక్కువగా కలిగిందకలవు. మీరుఎవరి సహాయంవల్ల సుఖంగా కాలం గడపదలచుకొన్నారో వారితోవిరోధాన్ని పెంచుకొనవలసివస్తుంది. ఇతరుల పలహాలకు లొంగవద్దు. విశ్రాంతి అవసరం.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి. విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీరు 23, 24 ల్లో మీ ఆరోగ్యం విషయమై కొంత జాగ్రత్త తీసికొనడం అవసరం 25,26, 27, 28 ల్లో ప్రయాణపరిష్కారాలకూ నూతనయత్నానికి శుభప్రదంపులకూ అవకాశాలు కలుగుతవి. పోటీదారులు పెరుగుతుంది. యంత్రాలూ భూములు కొనే ప్రయత్నాలు సుముఖంగా యుంటవి. మీ ఆలోచనలకు అధికారులూ ఆప్తులూ సహాయం చేస్తారు. 28 మిత్రసమాగమం. 29 క్రిందివారితో విరోధం శుభవార్త.

వృశ్చికం (విశాఖ, 4 వ పాదం అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో 23, 24, 25, 26 తేదీల్లో అనుకూలం అవుతవి. అనుకున్న వ్యవహారాల్లో అపజయం, లాభం రాగల వ్యాపారాదుల్లో వెనుకచాటూ ఏ విధంగా కలుగుతుందో గమనించ కలుగుతారు. అదే విధంగా 27, 28, 29 ల్లో పరిస్థితులు యెంతలో తారుమారు అయ్యేది చూడకలుగుతారు. పైతారీఖుల్లో నిరాశ కలిగించినవన్నీ సులభంగా అనుకూలంగా మారుతవి. కలిగిన భ్రాంతి చిక్కులు వదలుతవి. 29 శుభవార్త. ప్రయాణం.

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో 23, 24 ల్లో ముఖ్య పరిష్కారాలూ పెటుబడులూ ముగించడం అవసరం. 25, 26 ల్లో ఉద్యోగ వృత్తుల్లో విశ్రాంతి యుండేదు. సంఘంలో అశాంతి-అసంతృప్తిని కలిగించే సంఘటనలు కలుగుతవి. వీలయినంతవరకు దూరంగా యుండడం మంచిది. ఆరోగ్యం తృప్తికరంగా యుండేదు. కుటుంబంలో ఖర్చులు పెరుగుతవి. స్పెక్యులేషన్, పేకాటలూ వదలండి. 24 శుభవార్త. 28 ఆశాభంగం. 29 ఆరోగ్యభంగం.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈ వారంలో 23, 24 ల్లో ఆరోగ్యం తగ్గుతుంది. కండ్లు మంటగా యుంటవి. కుటుంబంలో ఖర్చులూ పెరగడానికితోడు ఆర్థికంగా చలామణి తగ్గుతుంది. పొరపాట్లు దిద్దుకొనవలేకపోతారు. ధనార్జన ప్రయత్నాలలో నిరాశ కలుగుతుంది. 25, 26 పరిష్కారాలకూ నూతన యత్నానికి మేలు. మీకు అపకారం తలపెట్టినవారున్నారనిమాత్రం మరువవద్దు. 27, 28, 29 ల్లో స్పెక్యులేషన్ - పెట్టుబడులూ వదలండి. భార్యా బిడ్డలకు ఆరోగ్యం తగ్గుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి యుద్యమ పరిస్థితులు గత వారంలోకన్నా మేలుగా యుంటవి. 23, 24 ల్లో ప్రయాణం అనుకూలంగా సూచిస్తుంది. ఉద్యోగ నౌకరీల్లో తలపెట్టినమార్పులు సాధించకలుగుతారు. 25, 26 లో డబ్బు చిక్కులు ఎక్కువ. సమయానికి సర్దుబాట్లు జరుపుకొనలేకపోతారు. 26, 27 ల్లో పరిష్కారాలు, పెట్టుబడులూ లాభకరం. వస్తువులూ, వస్త్రాలంకారాలూ కొంటారు. ఆరోగ్యం గత వారంలోకన్నా మేలుగాయుంటుంది. 27 శుభవార్త.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో ఖర్చులు ఎక్కువగా యుంటవి. చేతికి డబ్బు వస్తుంది కాని నిలువదు. యెప్పుడూ కోడవగానే యుంటుంది. ఓర్పులో వ్యవహారాలను చూచుకొనడం అవసరం. వస్తువులూ, వస్త్రాలూ, పోయే సూచనలున్నవి. జాగ్రత్తగా కాపాడుకొనడం అవసరం. పరిష్కారాలు పై వారానికి మార్చుకొనండి. స్పెక్యులేషన్ వద్దు. 25, 26 మిత్రులను కలుస్తారు. రాజకీయాదుల్లో నొప్పవారి పరిచయం-సహాయం కలుగుతుంది. 25 శుభవార్త.

పాలసుగంధ లేహ్యం
సర్వమేహములు మేహపొడలు, మచ్చలు, కురుపులు, చర్మవ్యాధులు, కుష్ఠు, మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను ఖండించుటలో అద్భుతమైనది. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బీ రు. 2-0-0, పోస్టేజి ప్రత్యేకము.
పి.సి.ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం. పెరిదేవి. (నెల్లూరు జిల్లా.)

అజ్ఞానం

(5-వ పేజీ తరువాయి)

ఇంతటి ఆలోచన తనకు గాక తిదన్నులకు వుండదని ఘంటాపథంగా నిర్ధారణ జేసుకున్నాడు.

పంతానం పెరుగుదల-అందువలన వస్తూన్న బాధలు-దీనినుండి విముక్తి పొందడానికిగాను తా నన్వేషించిన సులభమార్గము విమయాలన్నింటినీ కమలకు చెప్పాడు. భర్త తెలివికి-యోగ్యతకు ఎప్పుడూ మురిసిపోతూంటే ఆమె యీ మార్గానికి తేలిగ్గా నే ఆమోదాన్ని తెలిపింది.

ఆరుమాసాలు గడిచాయి. మొదటి అయిదు మాసాలు అనుకున్నట్లుగా నే గడిపేశారు. కాని ఉన్నట్టుండి ఒకనాడు యిద్దరూ మతి చెడే యోగభ్రష్టులయారు.

ఈ తప్పును త్వరలోనే తెలుసుకోగల్గినవాడు మాత్రం మోహనరావే! ప్రతి మానవుడూ సర్వసామాన్యంగా ఎప్పుడో ఒకప్పుడు - ఏదో ఒక విధంగా-తెలిసో! తెలియకనో! తప్పును జేస్తాడు. చేసినతప్పును తెలుసుకుని తిరిగి తననుతానే విమర్శించుకుని తిరిగి అలాంటి తప్పును చేయనన్నే దీక్షను బూని, తన దీక్షను సాగించుకోవడమే సర్వవిధాలా ఉత్తమ మానవుని లక్షణం. మనుజుని ప్రభావం, గొప్పదనం ఇందులోనే వుంది. ఈ విధంగా చేయగల్గిన మానవుడేమహోన్నతిపదవి నందుకొంటాడు. శాశ్వతమగు కీర్తిని సంపాదించుకుంటాడు.

మోహనరావు జరిగిన తప్పును త్వరలోనే తెలుసుకున్నాడు. తిరిగి అలాంటితప్పును చేయకుండేగా వుండాలని-అందుకు తగిన దృఢ ప్రతిజ్ఞను తీసుకోవాలని అనుకున్నాడు. కాని...ఈ పాత అతినికి నమ్మకం ధైర్యం తీసిపోయింది. వచ్చే శీతాకాలం వసంతకాలాలు తినకు అపకారం జేస్తాయని అతను భయపడ్డాడు. విజయాన్ని సాధించలేని, జయం గల్గుతుందనే నమ్మకంలేని ప్రతిజ్ఞ తీసుకొని తిరువాతి పశ్చాత్తాపపడే దానికంటే! నుండే భవిష్యత్తును ఆలోచించి అసలు అలాంటి ప్రతిజ్ఞ తీసుకొనక పోవడమే ఉత్తమమని నిర్ధారణ జేసుకున్నాడు.

అలాగని తిమ దాంపత్య జీవితం యొక్క భవిష్యత్తును కాలానికో! కర్తానికో! దేవుని మహిమకో! వెనుకటి జన్మల్లో చేసుకున్న ప్రారబ్ధ కర్తానికి వదిలేయటంగూడా అతని ఉద్దేశ్యం గాదు. కార్యాన్ని సాధించాలి. తన కుటుంబానికున్న ఆర్థిక పరిస్థితుల్ని బట్టి, నానాటికి క్షీణించి పోతూన్నట్టి తన భార్యా శరీరదార్ఢ్యాన్ని బట్టి సంతానం గలుగకుండానే జేసుకోవాలి. దీనికి మార్గమేమిటి?

ఒక మార్గాన్ని ఆలోచించాడు. పట్టుదలతో వుండటానికి ప్రయత్నించాడు. కాని...ఆచరణలో అది తనకు అసాధ్యమైన పనిగా తేలిపోయింది. తనకేగాదు. ఈ కార్యాన్ని విధంగా సాధించడం ఉప్పు-కారంతినే మానవమాత్రులెవ్వరికీ సాధ్యంగాదనుకున్నాడు. అందుచేతనే మరితర మార్గాలను ఆలోచించసాగాడు.

సంతాన నిరోధక విధాన మవలంబించడానికి మొదట్లో తానూహించింది గాక మరేమార్గాన్ని అనుసరించినా అది తప్పనిసరిగా బహిర్గతమౌతుంది. ఈ సంగతి ప్రజలకు తెలిస్తే నలుగురూ నవ్వుతారు. భారతదేశ పరిస్థితుల్ని బట్టి, పేద-మధ్య తరగతి కుటుంబాలకున్న ఆర్థిక పరిస్థితుల్ని బట్టి సంతాననిరోధ విధాన మవలంబించవలసిన అవసరం ఏమిటో ప్రజలింతే వరకూ గ్రహించనే లేదు. ముఖ్యంగా పల్లెటూళ్లల్లో నివసించేవారు మరీ అమాయకులు. వారమ్మకోలు - ఆచారాలు సిద్ధాంతాలన్నీ ఎప్పుడూ వెనుకనూపే మూస్తూంటాయి. వీరితో పెట్టుకు కూర్చుంటే లాభమే మీ వుండదు. ఏదో విధంగా సంతానం గలుగకుండేగా జేసుకోవాలి.

"జేశెంలో తింపికగుపు అధికంగా వుంది. ఇది ఇప్పట్లో తీరేట్లుగా లేదు. జనాభా పెరుగుతూన్నకొద్దీ కరువు గూడా పెరుగుతోంది. అందుచేత... బుద్ధిమంతులు - జాతీయ సేవాభిలాషులంతా సంతానం గలుగకుండా జేసుకోవాలి. ఇది చాలా అవసరం.

కాంగ్రెసు నాయకులు, ప్రభుత్వాధినేతలు చేసిన పై హెచ్చరిక అంతకుముందే మోహనరావు తమ మనోలోనే పెరుగుతూ వస్తూన్న భావాలకు మరింత ప్రోత్సాహాన్నిచ్చింది. ఇలాంటి మాటలు రేడియోలో విన్నప్పుడు - పత్రికలో చదివినప్పుడు మోహనరావు హృదయం నూతనోత్తేజంతో ఉప్పొంగిపోయింది.

ఇక నేమో ఒక విధాన మవలంబించాలి. అది బయటికిపొక్కినా సరే సామాన్య ప్రజలు మూఢ నమ్మకం గల్గిన ప్రజలు ఎలా అనుకుంటే తనకేం పెద్దలు తప్పనిసరిగా తనపనికిహర్షాన్ని నలిబుచ్చుతారు. డాక్టరు నడిగి ఇందుకు తగిన చికిత్స చేయించుకుంటాను. నేను జేసినపనిని వెంటనే కాంగ్రెసు నాయకులకు తెలియజేస్తాను. నేను జేసిన గొప్ప పనిని గురించి పోగడుతూ రేడియోలో చెప్పించుకుంటాను. పత్రికలలో ప్రకటన చేయుదుంటాను. అప్పుడు సామాన్య ప్రజల లెక్కమిటి.

ఇంతకూ ఏ డాక్టరు దగ్గరకు వెళ్లాలి? నేనడిగిన డాక్టరీ పనిచేయనంటే ఏమి జేయాలి? అతివిందు కెక్కువ ధనమడిగితే ఏమనాలి?

మోహనరావు మనస్సు మళ్ళీ ఆలోచనలో పడింది. యీ ఆలోచనలకు సరైన సమాధానం వెంటనే లభించక పోయేసరికి నెమ్మదిగా ప్రభుత్వంమీద విమర్శన బయలుదేరింది.

"సంతానాన్ని నిరోధించుకోమని చెప్పిన ప్రభుత్వం అందుకు తగిన అవకాశాల నెందుకు కలిగించగూడదు? ఇలాంటి సౌకర్యాలు లేక ప్రజలెందరు ఎన్నివిధాల బాధపడుతున్నారు? ప్రతి పంటరులోనూ వుండే డాక్టర్లలో ఒక డాక్టరుకు ఇందుకు తగిన బాధ్యతనాలిచ్చి ప్రజలకు ఉచితంగానే ఈ వైద్యం చేయమంటే! ఎంతబాగుంటుంది? ఇలా చేస్తే ఈ పాటి కప్పుడే ఎన్ని వందలమంది...కాదు...ఎన్ని వేలమంది ఈ విధాన మవలంబించే వారో గదా, ఇలాంటి విమర్శనలతో మోహనరావు కొంత కాలాన్ని గడిపేశాడు.

ఈ విమర్శనలవలన వచ్చే లాభం లేదని, తినకు పనినిసాధించడం కావాలని ఆలోచించి వెంటనే దగ్గర ఆఫీసులోనున్న డాక్టరు దగ్గరకు బయలుదేరివెళ్లేడు. తిరిగి పదిరోజులవరకు ఇంటికి రాను. గనుక ఈలోపుగా తినకోసం మెతరైనా వస్తే ఏదో పనిమీద ఎక్కడకో వెళ్లానని చెప్పమన్నాడు.

డాక్టరు దగ్గర కెళ్లి ఆయనతో మాట్లాడి అడిగిన ఫీజు చెల్లించుకొని సంతానం గలుగకుండేగా ఆపరేషన్ జేయించుకొని పదిరోజులవరకు ఇంటికి రాను. గనుక ఈలోపుగా తినకోసం మెతరైనా వస్తే ఏదో పనిమీద ఎక్కడకో వెళ్లానని చెప్పమన్నాడు.

వారం పదిరోజులు గడిచేసరికి ఈ వార్త "ఆనోటా నోటా" అందరికీ తెలిసిపోయింది. ఈ వార్త తెలుసుకున్నప్పుడు పదిమందీ పదిరకాలుగా విమర్శించారు. కొందరు చాటుగా విమర్శించారు. మరికొందరు బహిరంగంగా మోహనరావునకు వినబడేట్లుగానే విమర్శించారు. తనకు వినబడేట్లుగా ఎవరైనా విమర్శించినప్పుడు మనస్సుకు బాధగల్గి ఇలా అనుకునేవాడు.

"ఒకముగపిల్లను ఒకఆడపిల్ల ముత్తం ఇద్దరు కంటే ఎక్కువమంది పిల్లల్ని కనరాదని ప్రభుత్వం చట్టాన్ని తయారు చేస్తే బాగుంటుంది" నెలరోజులు జరిగేసరికి అంతా మామూలుగానే వుంది. ఇక నా విషయాన్ని గురించి విమర్శించేవాళ్లు చర్చించేవాళ్లు లేనే లేరు. కొత్తలో మాత్రం అలా అనుకున్నారు. అంతే...విమర్శించడం లేకపోగా చాటుమాటుగా కొందరు యువకులు వచ్చి సలహాలూడా అడగటం ప్రారంభించారు. తిమకుగూడా సంతానం గల్గకుండేగా చికిత్సి చేయించుకోవాలని వున్నదని అందుకు తిగిన సహాయం చేయుమని అడిగేవాళ్లు.

ఒక సంవత్సర మిలాగే జరిగిపోయింది. వివాహమై సంతానం గల్గడం ప్రారంభించిన తరువాతి సుఖం గానూ, శాంతిం గానూ ఆందోళనా రహితంగానూ మోహనరావు జీవితాన్ని గడపగల్గింది ఈ ఒక్క సంవత్సరమే.

రాయలసీమలో క్షామపరిస్థితులు

శ్రీ నరసింహదేవర సత్యనారాయణ

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్సు రాయలసీమనివారణసంఘమువారి ఆదేశప్రకారము క్షామ ప్రాంతములలోని పరిస్థితులను పరిశీలించి తిన్నివారణ కేంద్రములను అనువుచోట్ల కొన్నియేర్పాట్లు చేయుటకు యీ నెల 14 వ తేదీ నుంచి 20 వ తేదీవరకు ఆయా ప్రాంతములలో పర్యటనము గావించితిని. నా యనుభవములను నివారణ సాధన మార్గములను నూచించు చున్నాను.

గుంటూరుజిల్లాలో మెట్ట తాలూకాలలో వర్షాభావమువలన పంటలు పూర్తిగా చెడిపోయినవి. పశుగ్రాసములోటుగనున్నది. త్రాగేటందుకు నీళ్లులేవు. చెరువులు పూర్తిగా ఎండిపోయినవి. బావులు యింకిపోయినవి. వంగోలు తాలూకాలో 2000 రూపాయలు కిమ్మత్తుచేసే ఎడ్లజతలు నాలుగైదువందల రూపాయలకు, రైతులు మేసలేక, అమ్ముకొంటున్నారు. నాణ్యమైన వంగవోలు పసువులకు పటినగతి యిది. ఈ వంగవోలు తాలూకాలో మార్చి నెలలోనే నీటిరెద్దడి కలుగుటవలన ఏప్రియలు మే నెలలలో ముందు వేసంగిరోజులలో యింకను దుర్భర పరిస్థితులు వాటిల్లగలవని పసి పిల్లలతో పాటు కుటుంబములు పల్లెలవీడి పట్టణములకు పట్టుచున్నారు. ప్రస్థానం ప్రారంభమగుచున్నది. ఈ కుటుంబములకు పనికల్పించి క్షుధార్తిని తీర్చవాధులు కొనలేను. ఈ కుటుంబములకు వెంటనే ప్రభుత్వంవారు ఆశ్రయమిచ్చి కాపాడకపోయిన వీరి ప్రస్థానముతోపాటు వేసంగిలో వీరితోబాటు కలరా అంటువ్యాధులు జిల్లాలోప్రాకకతప్పదు.

కర్నూలుజిల్లాలో మార్కాపురం, కంభం తాలూకాలలో నీటి ఎద్దడి మిక్కుటముగా యున్నది. త్రాగేటందుకు నీళ్లు లేవు. చెరువులు పూర్తిగా ఎండిపోయినవి. బావులు యింకిపోయినవి. 2000 రూపాయలు కిమ్మత్తుచేసే ఎడ్లజతలు నాలుగైదువందల రూపాయలకు, రైతులు మేసలేక, అమ్ముకొంటున్నారు. నాణ్యమైన వంగవోలు పసువులకు పటినగతి యిది. ఈ వంగవోలు తాలూకాలో మార్చి నెలలోనే నీటిరెద్దడి కలుగుటవలన ఏప్రియలు మే నెలలలో ముందు వేసంగిరోజులలో యింకను దుర్భర పరిస్థితులు వాటిల్లగలవని పసి పిల్లలతో పాటు కుటుంబములు పల్లెలవీడి పట్టణములకు పట్టుచున్నారు. ప్రస్థానం ప్రారంభమగుచున్నది. ఈ కుటుంబములకు పనికల్పించి క్షుధార్తిని తీర్చవాధులు కొనలేను. ఈ కుటుంబములకు వెంటనే ప్రభుత్వంవారు ఆశ్రయమిచ్చి కాపాడకపోయిన వీరి ప్రస్థానముతోపాటు వేసంగిలో వీరితోబాటు కలరా అంటువ్యాధులు జిల్లాలోప్రాకకతప్పదు.

కర్నూలుజిల్లాలో పోరుకు, బంగనపల్లె ప్రాంతములలో క్షామపరిస్థితులు చాలా దుర్భరముగా నున్నవి. ఇక్కడ 10 వేల రాట్నములు పని చేయించుటకు అవకాశమున్నది. ఇది పత్తిపండే ప్రాంతము. రాట్నముమీద నూలు బాగా తీసేవాళ్లున్నారు. పనికల్పించే దాతలు లేరు. సహకార పద్ధతులపై రాట్నపరిశ్రమ అభివృద్ధిపరచి వేలకొలది స్త్రీలకు పని కల్పించవచ్చును.

కడపజిల్లాలో రాజంపేట ప్రాంతములో నందనవనము లాసున ఫల పుష్ప భరితమైనట్టి నారింజతోటలు నేడు నీరులేక ఎండిపోయినవి. వేలకొలది ఆదాయము వచ్చెడి తోటలన్నియు ధ్వంసములైనవి. మైదుకూరు ఫీర్కా, కోరిపాడు రాజంపాలెం ప్రాంతములలో పంటలు పూర్తిగా చెడిపోయి నందున క్షామకేంద్రములు పెంటనే స్థాపించవలసి యున్నది. ఇచ్చట ఆనందాశ్రమ స్థాపకులను వీరబ్రహ్మంగారి యాజమాన్యమున యీ ప్రాంతములో రాట్నపరిశ్రమ వృద్ధి పరచబడుచున్నది. వీరికి ధనస్తోమతు తక్కువ. 10 వేల రూపాయలు పెట్టుబడి పెట్టినచో రాట్నపరిశ్రమ వీరు పెంపొందించి వేలకొలది స్త్రీలకు తోడ్పడగలరు. శ్రీమతి దుర్గాబాయమ్మగారు ఈ ఆశ్రమమును వచ్చి చూచివెళ్లిరి.

ప్రొద్దుటూరు తాలూకాలో రూరలు డెవలెప్‌మెంటు ఆఫీసరుగారు ఈ ప్రాంతములో రాట్నపరిశ్రమ వృద్ధిచెందుటకు ఒక ప్రణాళికనైచి ప్రభుత్వంవారికి పంపించిరి. ఈ ప్రణాళికప్రకారము సహకారరాట్న సంఘములు రిజిస్టరు చేయవలసినదిగా రిజిస్ట్రారు వారిని కోరిరి. ఇంకను ఆలోచనలోనే యున్నది. ఈ తరుణములో ఖద్దరు పారిశ్రామిక సంఘములు రిజిస్టరు చేసినచో ఈ ప్రాంతములు పదివేల చర్కాలకు పని కల్పి కొటకముచే అల్లాడు ఎంతమందికో స్త్రీలకు పని కల్పించి పోషింపవచ్చును. కడపలో డెప్యూటీ రిజిస్ట్రారు వారిని కలుసుకొని సత్వరముగా యీ ప్రాంతములలో ఖద్దరు సహకార సంఘముల రిజిస్టరు చేయవలసినదిగా కోరితిని. జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులు డెప్యూటీ రిజిస్ట్రారుగారిని సమావేశపరచి క్షామ నివారణకు రైతులకు అప్పులు యిచ్చుటకు, వాయిదాలు అభివృద్ధిపరచుటకు సంప్రతించితిని. వారు యీ విషయమై వెంటనే 5 లక్షలరూపాయిలు బ్యాంకు ద్వారా అప్పులు బట్టువాడాచేసి రైతులకు యీ తరుణములో తోడ్పడుటకు నిశ్చయించిరి.

కడపజిల్లాలో క్షామనివారణకు శ్రీ కోటిరెడ్డిగారు 3 కోటి రూపాయిలకు ఎస్టిమేటు వేసి ప్రభుత్వమువారికి నివేదించినారు. శ్రీమతి దుర్గాబాయమ్మగారు ఈ ప్రాంతములలో క్షామ పరిస్థితు లెట్లున్నవి పత్రికలలో యిది వరలో ప్రకటించినారు. ఆర్తానాదములు గోజారోజునకు హె

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ మార్చి 30-వ తేదీ, ఆదివారము

అజ్ఞానం

శ్రీ రావెళ్ల హనుమంతరావు

(గత సంచిక తరువాయి)

ఏనిముషంలో ఎవ్వరి కెలాంటి కష్టాలు-నష్టాలు సంప్రాప్తమవుతాయో ఎవ్వరూహించగలరు? ఈ నిముషంలో వున్న సుఖాన్ని-ఆనందాన్ని జూసుకొని సంతోషించుతాం. గర్వపడుతాం. మరోనిముషంలో ఎలాంటి కష్టం వస్తుందో! ఎలాంటి దుస్సంఘటనలు వస్తాయో! తెలుసుకోలేం. కాలచక్రంలో కష్టాలు దాగివున్నాయో! సుఖాలు దాగివున్నాయో! ఎలా తెలుస్తుంది?

మోహనరావు పని ఇంతే అయింది. కమలానికి సెలవిప్పించింది. గర్భం ఎర్పడింది. దారుణమైన ఈ వార్త, విషాదకరమైన ఈ సంగతి మోహనరావును చిన్నబుచ్చియపరచింది. అంతేగాదు. నిలువునా కృంగదీసింది. సంతోషం కలుగవలసిన గర్భం వుండేందుకుగాను తాను ఆపరేషన్ చేయించుకున్నాడు. అయినా తన భార్య గర్భవతి అయింది. ఏమిటీ విచిత్రం? తనభార్య పతివ్రత అనుకున్నాడు. శీలవతి అనుకున్నాడు. అయితే...ఈ దుస్సంఘటన ఎలా జరిగింది? తాను పొరబడ్డాడు? తమ భార్యలు పతివ్రతలని భావించి మోసపోయేవాళ్లవలె తాను గూడా మోసపోయాడా?

ఈ వార్త గ్రామమంతటా వ్యాపించింది. మంచిసంగతి నల్లురికి తెలియటం కష్టం. గాని ఇలాంటి చెడుసంగతులు త్వరగానే అందరకూ తెలిసిపోతాయి. స్త్రీలు, పురుషులు, చిన్నలు పెద్దలు ఎక్కడ నలుగురుజేరినా ఇదే విషయాన్ని గురించి మాట్లాడుతున్నారు.

కమలం వ్యభిచారి అని ఎవ్వరూ ఎప్పుడూ అనుకోలేదని కొందరంటే! ఏమో... ఏ పుట్టలో ఏ పాముందో ఎవ్వరికి తెలుసు అని మరికొందరన్నారు. నిప్పుకు చెదలుపట్టాయని మరికొందరు వ్యాఖ్యానించారు. ఎందరెందరో నల్లుగా చాటుమాటుగా ఇలాంటి వన్నీ జరుగుతుంటాయో అని కొందరంటే అందుకనే ఇలాంటి ఆపరేషన్లు చేయించుకోవడం తగని పనియని మరికొందరన్నారు. "మొగుడు కొట్టిన దానికంటే-తోడికోడలు దెప్పినదాని తడుపొచ్చిందన్నట్లు" ప్రజలు చెప్పకొని ఈ మాటలు మోహనరావుకు మరింత ఆందోళనను గలుగజేశాయి.

ఇక కమలం సంగతి సరేసరి. ఏపాపమెరుగని తనకీ దుర్గతి ఎందుకు సంభవించిందో తెలుసుకోవడానికే మతి మతిమైపోతోంది. గర్భం యేర్పడినప్పుడు స్త్రీలకు సహజంగావుండే వికారాలు ఆమెను మరింత అధికంగా కృంగదీస్తూన్నాయి. శీలవతి వని-గుణవతివని-పతివ్రతవని ధీమాగా తిరిగే తనను కాల మీవిధంగా పరీక్ష చేస్తూన్నదేమోనని ఒక్కొక్కప్పుడు తనకు తానే సమాధానంగా చెప్పుకునేది. అప్పుడే ఇరుగుపొరుగువారు నూటి-పోటిగాను, చాటుమాటుగాను అనుకునే మాటలు, తనను నిందించుతూ, ఎగతాళిచేస్తూ చెప్పుకొనే మాటలు వింటే తిరిగి విచార సముద్రంలో మునిగిపోయేది. ఈ విచారంతో, తీరనిదుఃఖంతో ఆమె రోజురోజుకు కృంగి - కృశించి-నీరసించిపోతోంది. తెల్లగా పాలిపోతోంది. ఇంటినుండి బయటకు రావడానికి బిడియపడుతోంది.

తలవని తలంపుగా కమల కొచ్చిన యీ గర్భం కమలా-మోహనరావుల మధ్య తీరని విభేదభావాల్ని గూడా గలుగజేసింది. వివాహమైన తరువాతి ఇంతవరకూ వారిద్దరిమధ్య తగాదాలొస్తాయని ఇద్దరిలో ఎవ్వరూ, ఎప్పుడూ అనుకోలేదు. అంతేగాదు. ఆస్తివున్నా! లేకపోయినా! ఇద్దరూ చివరివరకూ కలసి మెలసివుండే ప్రేమజీవితాల్ని గడపాలని, ఆదర్శప్రాయులుగావుండాలని శపథం జేసుకున్నారు గూడా.

కమలం ఎన్నోవిధాలుగా బతిమాలుకుంటోంది. తాను ఏ పాపమెరుగనని ప్రమాణం జేస్తోంది. గత జీవితంలోని మధురాతి మధురఘట్టాల్ని గుర్తుకు దెచ్చి భర్త పాదాలపైబడి ప్రాధేయపడుతోంది. ఎన్నిజేసినా మోహనరావు మనస్సు మారటంలేదు. అలా మార్చుకోనేందుకు అతను ప్రయత్నం గూడా చేయటంలేదు. విషయం కంటికి కనపడుతూన్నపుడు, తప్పు జరిగిందని స్పష్టంగా తెలుస్తూన్నపుడు నమ్మేదెలాగు?

ఏమిచేయాలో! తెలియనిబాధతో, భవిష్యత్తును ఊహించలేని విచారంతో బాధపడే మోహనరావు ఎందుకైనా మంచిదని తన రెండో బావమరిదికి కబురు పంపించాడు. దాదాపు ఆ ఇద్దరూ సమానవయస్కులు గావటం వలన, రాజకీయ-ఆర్థిక - సాంఘిక మార్పుల విషయంలో ఇద్దరూ ఏకాభిప్రాయులు గావటంవలన అతనితోనే విషయాలను చర్చించితే బాగుంటుందని పిలిపించుకున్నాడు. ఏకాంత ప్రదేశంలో కూర్చొని ఇద్దరూ ఎంతోసేపు చర్చించుకున్నారు. వాద ప్రతివాదాలు చేసుకున్నారు. ఎన్నిజేసి నా కంగా కృంగదీస్తూన్నాయి. శీలవతి అసలు ప్రశ్న ప్రశ్నగా నేవుంటోంది. కమలం తన ప్రాణంమీదకుమృత్యువు వచ్చిపడుతూన్నా అబద్ధమాడదు. అబద్ధమాడి తనను కాల మీవిధంగా పరీక్ష చేస్తూన్నదేమోనని ఒక్కొక్కప్పుడు గతంలో జరిగిన సంఘటన లనేకం తెప్పించి వాడుమని చెప్పారు. అందుకు సమాధానంగా డాక్టరుగారు ఈ పూట ఇచ్చినమందులు వాడండి. రేపు ఉదయంచూసి అలాగే చేద్దామని చెప్పేసరికి వాళ్లు తిరిగి వచ్చేస్తూన్నారు. వాళ్లు దిగగానే రాకుండే ఏడుపులు - పెడబొబ్బలు విన వస్తూన్నాయి.

సుజనసూక్తి

స్నేహం

సత్యశ్రీ

అరిది అవూళ్ళోని రామయ్య సీతమ్మ అనే పేదదంపతుల పూరిగిడిశ, ఆ యింటి ముందుకి ఓ కారు వచ్చి 'హారన్' మ్రోగిస్తుంది! ఆ యింట్లోంచి ఓ కుర్రవాడుపుస్తకాలుపట్టుకునివచ్చి కారు ఎక్కుతాడు!! కారు రైటో మంటూ పరుగెత్తుతుంది!

పూరిగుడిశ ముందు కారు ఆగటం ఏమిటి? దానిలోంచి ఓ పెద్ద కుర్రవాడు వచ్చి కారులో ఎక్కటం ఏమిటి?! అని ఆశ్చర్యపోతున్నారు కదూ? ఆ కథ అంతా చెబుతా వినండి! ఆ కారు అవూళ్ళోని ఓజమీందారుగారిది. వారికి కావలసినంత ధనమూ, ఆస్తి ఉంది. ఆ వూళ్ళో బడి కూడావారు కట్టించిందే వారికి లేక లేక ఒక్కడే కొడుకుపుట్టేడు. అతని పేరు రఘు. అతను వాళ్ళస్కూల్లోనే (జమీందారుగారు కట్టించినది) దరుపుకుంటున్నాడు. అతను శ్రీమంతుల పుత్రుడయినా పుట్టుకతోనే పేదసాదలంటే దయా, దాక్షిణ్యాలు ఏర్పడాయి. రఘు ప్రతిరోజూ వాళ్లకొడుకు మీద స్కూలుకి వెళ్లి, వచ్చేవాడు. అతనికి ఆ స్కూల్లో ముఖ్యమయిన స్నేహితుడు పేదదంపతులయిన రామయ్య సీతమ్మల కొడుకు వాసు. వాసు పేదవాడయినా రఘు అతనిలో ఉన్న సద్గుణాలను బట్టి అతన్ని ప్రాణస్నేహితుడుగా చేసుకొన్నాడు. ప్రతిరోజూ తను స్కూలుకు వెళ్ళేటప్పుడు వాసు యింటిదగ్గర కారు ఆపి అతన్ని కారులో ఎక్కించుకుని బడికి వెళ్లుతుండేవాడు. వచ్చేటప్పుడు కూడా కారు ఆపి వాసును యింటిదగ్గర దింపి మరీ వెళ్ళుతుండేవాడు. పేదకుర్రాడితో, తన కొడుకు రఘు స్నేహం చేస్తున్నారని జమీందారు ఒకటి రెండుసార్లు అతనితో స్నేహం చెయ్యటం మనలాంటి ధనవంతులకు చాలా చిన్నతనమని చెప్పేడు. కాని రఘు దానికి ఒప్పుకోకపోవటం వల్ల, జమీందారుగారు గట్టిగా చెప్పలేక, రఘు యందున్న పుత్రప్రేమచేత, అతను చేసే పనిని కొదవక పోయారు. రఘు, వాసుల స్నేహం ఆ వూళ్ళోవాళ్లందరకుఎంతో ఆశ్చర్యాన్ని, ముచ్చటను గలిగించింది. ముఖ్యంగా వాసు తల్లిదండ్రులు తన కొడుకు ఒక శ్రీమంతుల బిడ్డతో స్నేహం చేస్తున్నాడని ఎంతో మురిసిపోయారు. రఘుపేదలయందు చూపే ఉదారగుణాన్ని ప్రశంశించారు.

రఘు వాసూని తన యింటికి ఎన్నోసార్లు తీసుకెళ్లాడు. ప్రతిరోజూ కారుమీద యిద్దరు షికారు వెళ్లేవారు. యిద్దరూ కలసి వాళ్ళ యింట్లో ఆడుకునేవారు. స్కూల్లోకూడా వాసూని తన ప్రక్కనే కూర్చో బెట్టుకునేవాడు. వాసు, రఘూల స్నేహం రోజురోజుకీ వృద్ధిపొందుతూ ఉండేది.

ఆ స్కూల్లోనే 'రామూ' అనే ఓ కుర్రవాడుకూడా చదువుతున్నాడు. వాడియిల్లు. వాసూ, యింటి ప్రక్కనే వాడు ఉత్తపోకిరి, దొంగ. అటువంటి వాడితో స్నేహం యెవరు చేస్తారు? వాసును జమీందారుగారి అబ్బాయి ప్రతిరోజూ కారుమీద బడికి తీసుకెళ్లటం తీసుకు రావటం యింటి ప్రక్కనే ఉన్న రాముకు కొంచం ఈర్ష్య కలిగించింది!

వాళ్లయిద్దరిస్నేహం ఎలా అయినా విడగొట్టటానికి ప్రయత్నించేవాడు.

ఆరోజు జమీందారుగారి యింట్లో గొప్ప విందు జరుగుతుంది. ఎందుకంటే వారి అబ్బాయి రఘు పుట్టినరోజు! అందుకనే యెంతో మందిని విందుకు పిలిచి, పెద్ద ఆటపాటలతో జరుపుకుంటున్నారు. రఘుకూడా తన పుట్టిన రోజు పండుక్కి వాళ్ల బళ్ళో కుర్రవాళ్లందరిని పిలిచాడు విందుకు. వాసును తనే స్వయంగా కారుమీదవెళ్లి తీసుకొచ్చాడు. బడిపిల్లలందరకు ప్రత్యేకంగా ఓగదిలో విందు భోజనమునకు టేబిల్స్, కుర్చీలు ఏర్పాటుచేసేరు. జమీందారులు వాళ్లకేంకొదువ? ఎన్నయినా చెయ్యగలరు! బడి కుర్రవాళ్ళతోపాటు మన 'పాకిరిరాము' కూడా వచ్చాడు.

విందు జరుగుతుంది. ఆజాగ్రత్తవల్ల రఘుచేతి వజ్రాలు పొదిగిన ఉంగరం ఒకటి జారి టేబిల్ క్రిందపడింది. దీన్ని రఘుగానీ మరెవరూగానీకని పెట్టలేదు.

రామూ ఎందుకో టేబిల్ క్రిందికి చూచాడు. అతనికి ఆ వజ్రాలవుంగరం కనబడింది. అపజేదొంగకదూ! దాన్ని ఎలాఅయినా కాజేయ్యాలని దుర్బుద్ధి పుట్టింది. మెల్లగా టేబిల్ క్రింద వుంగరాన్ని కాలితో అందుకుని తన జేబులో వేసుకున్నాడు.

విందు అయిపోవటంవల్ల అందరూ చేతులు కడుక్కోవటానికి లేచారు. రఘు చేతులుకడుక్కునేటప్పుడు తన చేతిఉంగరం కనపడలేదు! చాలా గాబరాపడ్డాడు. ఎక్కడయినా జారిపోయి ఉండవచ్చునని గదంతా వెతికాడు. కాని అదిఅక్కడఉండేలేదా దొరకటానికి? ఈ సంగతి జమీందారుగారికి తెలిసింది. మండిపడుతూవచ్చా కని పెట్టి "బహుమానంగాయిచ్చి మళ్ళీ చెతుకుతున్నావెందుకు?" అని దుమ్మెత్తిరంగా అన్నాడు. రఘు తెల్లబోయాడు!

జమీందారుగారికి అంతులేని కోపమొచ్చింది. నిర్దోషి అయిన వాసూని దొంగతనం చేసిన నేరానికి నౌకర్లని తిన్నమని ఆజ్ఞయిచ్చాడు. రఘు ఎంతో బ్రతిమలాడాడు వాళ్ళనాన్నని, వాసూని కొట్టొద్దని. కాని జమీందారుగారు ఊరుకోలేదు. నౌకర్లు అమాయకుడైన వాసూని కొడుతున్నారు. వాసు పాపం దెబ్బలు భరించలేక, ఏడుస్తున్నాడు. ఈ దృశ్యం రఘు చూడలేక పోయాడు. ఏడుపుకూడా వచ్చింది! యిక చూడలేక వాసూని కొడుతుంటే ఆపటానికి కని అడ్డమెళ్ళాడు! వాసూకి తిగిలే దెబ్బ తప్పిపోయి రఘుకి తగిలింది! అసలే సుకుమారుడవటంవల్ల వెంటనే స్పృహతప్పి పడిపోయాడు! ఇదచూసి సరికి జమీందారుగారికి కంగారు పుట్టింది, వెంటనే రఘుని మంచం మీద పడుకోబెట్టేరు. వాసుని కొట్టటం ఆపుచేసి యిక మా అబ్బాయితో తిరిగావంటే దంపేస్తానన్నాడు. ఏం చేస్తాడు పాపం ఏడ్చుకుంటూ యింటికి వెళ్ళిపోయాడు. బడిపిల్లలందరూ యింటికి వెళ్ళిపోయారు.

రామూకి యింటికివెళ్ళిన దగ్గిరనుంచి మనస్సు నికలమయ్యింది. ఒక, నిర్దోషిని, అమాయకుణ్ని, అనవసరంగా అపనిందల పాలుచేసి, కొట్టించానే, అని బాధ పడ్డుకుంది. రాత్రి కన్నుమూసినా వాసూని కొట్టిన దృశ్యాలు తెరమీద బొమ్మల్లా కనిపించసాగాయి! ఏమీ ఎరుగని అమాయకుడికి ఘోరాతిఘోరం చేశానే అని విచారము కలిగింది రామూకి. కానీ ఏం లాభం అంతా జరిగిపోయింది! అతని మనస్సులో ఒకటే నిర్ణయం చేసుకున్నాడు. రేపు తప్పకుండా జమీందారుగారి దగ్గరకువెళ్ళి వాసూ నిర్దోషి అని చెప్పి, తన్ను క్షమించమని వేడుకోవాలనుకున్నాడు.

అక్కడర రఘుకి దబ్బతగిలి జ్వరం చాలా తీవ్రంగావచ్చింది. జ్వరంలో కలవరింతలు బయలుదేరాయి. "వాసుని కొట్టకండి! అబ్బ! మళ్ళాకొడతారా? ఆగండి!" అని తీవ్రజ్వరంలో కలవరింతలు మొదలుపెట్టేయి! ఎప్పుడు "వాసూ! వాసూ!!" అని కలవరింతలే? యిదిచూచి జమీందారుగారు కంగారుపడి డాక్టరును పిలిపించాడు. డాక్టరుగారు అంతాచూచి "మీ అబ్బాయి కలవరించే అతన్ని తెప్పించి చూపితే గాని బాగుపడదు. నామందులేమీ పని చెయ్యవు." అని సలహాయిచ్చి వెళ్లిపోయాడు. వెంటనే జమీందారుగారు వాసును నౌకర్లచేత తెప్పించారు. వాసు ఎంతో గాబరాగావచ్చి రఘు మంచంమీద కూర్చున్నాడు. రఘు మంచంమీద కూర్చున్నాడు. యిక వాసూ, రఘులు, విడవని స్నేహితులువాళ్లు ఎంతో సంతోషంగా ఆడుతూ, పాడుతు హాయిగా వున్నారు!

జీవిత చిత్రం

కొండా వెంకటరంగారెడ్డిగారు

హైదరాబాదు కొత్త ఆబ్కారి మంత్రి



హైదరాబాదు కొత్త మంత్రివర్గంలో అందరికన్నా ధీమాగా కనబడేవ్యక్తి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు. పట్టుదల, ఉత్సాహమూ, సేవాసక్తి ఆయనలో మూర్తీభవించాయనవచ్చు.

రెడ్డిగారు 1891 జనవరిలో మహబూబ్‌నగర్ జిల్లా ధర్మసాగరంలో జన్మించారు. వ్యవసాయదారులవంశం కావడంవల్ల కొబోలు స్వయంకృషి ప్రభావంగానే జీవితంలో పైకి వచ్చారు.

బల్లభైఏళ్ళవాడు న్యాయవాదివృత్తి నవలంబించి, చాలా ఉన్నతికి వచ్చారు. స్వయంగా న్యాయవాది తరగతులు నడిపి దాదాపు రెండవందల మందికి శిక్షణ ఇచ్చారు. 1918 లో వకీళ్ళ ప్రతినిధిగా మజిలిస్ కజ్ ఖానీస్ (శాసనసభ)కు ఎన్నికై, తన వృత్తికీ, రైతుగానికీ ఎంతో సేవచేశారు. రైతుసమస్యలకు సంబంధించిన 30 బిల్లులను ఆసభలో ప్రవేశపెట్టారు. ఆరోజుల్లోనే అన్యశాఖా వివాహాలలో స్త్రీలకు పౌరస్వత్వాలుండాలని ప్రతిపాదించారు.

1922 లో ఆంధ్రమహాజనసంఘాన్ని స్థాపించినవారిలో రెడ్డిగారొకరు. ఆసంఘాభివృద్ధికి చాలా పాటుపడ్డారు. ఆసంఘం నిజామాంధ్ర మహాసభగా రూపొందినతర్వాత ౯-వ 10-వ వార్షిక సమావేశాలకు రెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. మొదటిసారి అధ్యక్షులైనప్పుడే సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలన్న తీర్మానం చేయించి, మహాసభను రాజకీయాలలోకి దింపారు. అప్పుడే ప్రజలలో మహాసభ ఆదర్శాలను ప్రచారంచేయటానికీ, రాజకీయ చైతన్యము కలిగించటానికీ కార్యక్రమం తయారైంది. సిమ్మట, భువనగిరిలో జరిగిన 11-వ మహాసభకు రావి నారాయణరెడ్డిగారు అధ్యక్షుడుగా ఎన్నికకావటం, సంస్థలో కమ్యూనిస్టులదిపైచేయి కావటం మూలంగా రెడ్డిగారు ముందుముల రామచంద్రరావు, బూరుగుల రామకృష్ణరావు ప్రభృతులతో కలసి వేరుగా మహాసభను స్థాపించారు.

ఆదినుంచీ గ్రంథాలయోద్యమం అంటే రెడ్డిగారికి చాలా అభిమానం. హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయ నిర్వహణలో శ్రద్ధ చేసుకొని, తదభ్యున్నతికి విశేష కృషిచేశారు. 1934 లో నాంపల్లిలో దేవన గ్రంథాలయం స్థాపించి, నలుగురినీకూడ దీనికి దానికి చక్కనిధివసం వగైరా ఏర్పాటుచేశారు.

1938 లో సంస్థానకాంగ్రెస్ స్థాపనకు కృషిచేసిన ముఖ్యులు రెడ్డిగారొకరు. ఆనాటినుంచీ కాంగ్రెస్‌లో బాధ్యతగల పదవులు నిర్వహిస్తూ, ఆ సంస్థ ఆశయ సాఫల్యానికి ఎంతో కృషిచేశారు. 1940లో జాగీరు ప్రజా సంఘం ఏర్పాటుచేసి, తదధ్యక్షుడుగా, కార్యదర్శిగా జాగీరు ప్రజల బాధలను నివర్తింపచేయటానికి చాలా కృషిచేశారు. 1947 లో సత్యాగ్రహంలో పాల్గొని 8 మాసాలు కారాగారవాసం అనుభవించారు. తర్వాత కాంగ్రెస్‌లో విభేదాలు వచ్చినప్పుడు రామకృష్ణరావు ప్రభృతులతో పోటీ కాంగ్రెస్‌లోచేరారు. అనంతరం కాంగ్రెసువారులు ఏకమయి కొత్త నిజామాంధ్ర కాంగ్రెసు అధ్యక్షులైనారు.

సంస్థానంలో రెడ్డిజన సంఘాభివృద్ధికి రెడ్డిగారు చాలా తోడ్పడ్డారు. 'గోలకొండ' పత్రికకు అండగావుండి తెలంగాణాలో విజ్ఞాన ప్రచారానికి దోహదం చేశారు. స్వయంగా ఎన్నో గ్రంథాలు ఉర్దూలో వ్రాశారు.

సంస్థాన ప్రస్తుతస్థితి కేవలం కృతకమైనదనీ, ఇది భాషాప్రయుక్తంగావిభక్తమై తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలు విశాలాంధ్రగా ఏర్పడాలనీ, దానికి కాక తీయులరాజధానిఓరుగల్లు ప్రధాన స్థానం కావాలని మనసారా వాంఛిస్తారు. సంస్థాన జనాభాలో అధికసంఖ్యాకులైన ఆంధ్రులకు సంస్థాన పరిపాలనాది కాలలో అర్హస్థానం సంపాదించేందుకు ఆపార కృషిచేసిన వెంకటరంగారెడ్డిగారి ఈ చిర వాంఛ, అచిరకాలంలోనే ఫలవాప్తి నందుగాక.

తేలుకుట్టు, పాము కరవులకు మందులు

మద్రాసు, మార్చి 29: శ్రీ. శ్రీపాల రాజా సువర్చి గారిల్లా వ్రాస్తున్నారు. ఈమధ్య తిరుతణిలో ఒక ఉపాధ్యాయుని తేలుకుట్టి మరణించినవార్త చూసి చాలా విచారించినాము. తేలుకుట్టుకు ప్రజలకు తేలికగా లభించే మందు ఒకటుంది. తిప్పతీగ ఒక అంగుళం ముక్క నోటిలో వేసుకొని నమిలి మింగివేస్తే బాధ కొద్దిక్షణాల్లో తగ్గుతుంది. నమిలితే వచ్చిన నీరూటనే కుట్టినచోట పూస్తే అది కూడా ఉపశమించానికి తోడ్పడుతుంది.

మండ్రగబ్బ కుట్టినా కూడా ఈ మందు పనిచేస్తుంది.

పాము కరిస్తే....

ఈసందర్భంలో పాము కరిచినప్పుడు చేయవలసిన చికిత్సను కూడా చెప్పడం మావిధి అని భావిస్తున్నాము బండి గురువింద వేరు చూర్ణము ½ తు. 10 మిరియపుగింజల చూర్ణము కలిపి లోపలికి ఇస్తే ఏలాంటి పాము విషమునైనా విడిచి వేసి, ప్రాణాలు కాపాడుతుంది. పాముకరచిన వారు స్పృహ లేకుండా, పళ్లు బిగుసుకుపోయి నోరు తెరవలేకుండా వుంటే అపాదేని చెదవులకు అంటించినా పని జరుగుతుంది.

ప్రత్తినూళ్లు

5,00,000 గట్టిదనమునకు, నమ్మకమునకు యెక్కువ పరీక్ష కండెలు 80 నెంబరు వరకు.

చేయబడి మధుర మిల్సు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి.

మధుర మిల్సు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు

మధుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి

నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు. మేము నేత నేయము.

మా ప్రత్యేకతలు:

ఒంటి నూలు - జంట నూళ్లు - చీజ్ యారన్సు పడుగునూలు - కోన్‌యారన్ కార్డుయారన్ కొంబ్డుయారన్సు - వగైరా.

మేసర్సు:

మెసర్సు ఏఅండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్.

'PHONE: 250 (4 Lines) మధుర. 'GRAMS: "HARVEY"

శతమూలికాదిలేహ్యము

40 తు-రు. 18-0-0.

లోహభస్మకిసింధూరముతో; రత్నభస్మాలతో తయారుచేయబడినది

ఈ లేహ్యము శ్రీపురుషాదుల సమస్తసుఖవ్యాధులవలన కలుగు బాధలను శరీరమున బయలుదేరు పొడలు, మచ్చలు; 20 మేహములను; 18 కుష్ఠువులను, స్త్రీల ఋతుశూల, కుసుమలు, నష్టసంతానము మాన్పి, చక్కని సంతానము కలుగజేయును.

శ్రీ భుజంగరాజైద్యశాల, తాళ్లరేవు, తూ. గో. జిల్లా.

అంతర్జాతీయ పోటీలో ప్రథమబహుమతి కథలు!!

ప్రపంచ కథానికల పోటీలో ప్రథమ బహుమతిపొందిన నాలుగు కథలూ వచ్చే ఆదివారంనుంచీ!

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధంలో

వరుసగా ప్రకటించబోతున్నాం.

— కథల వివరాలు —

(1) "నిద్రపోయే వంచి" — ఫిన్‌లాండ్; రచన: టుల్లీ రైజొనెన్.

(2) "ఎందుకు" — ఫ్రాన్సు; రచన: అనీపాటావ్.

(3) "అయిదవనాడు" — ఫ్రాన్సు; రచన: పెయిరీబాసన్.

(4) "ప్రేమ నా చిన్నినాటి కలలను చీల్చివేస్తుంది" — నార్వే; రచన: జోహాన్ బోర్జన్.

నర్సు హార్వేస్ మిక్శ్చర్ వల్ల బిడ్డలకు నిద్రపట్టి అలసిన తల్లులకు సేదదీరును

వారి పరీక్షింపబడిన యీ చికిత్స 70 ఏండ్ల పైగా నుండి బ్రిటిష్ బిడ్డతల్లులచే నువయోగింపబడుచున్నది. నర్సు హార్వేస్ మిక్శ్చర్ బిడ్డలలోని అజీర్ణమును, నమవరచును. కడుపు ప్రేగుల జబ్బులను తొలగించును. ఈ విధంగా వారికి హాయిగా నిద్రపట్టింది ఆరోగ్యమును పెంపొందించును. నర్సు హార్వేస్ నిరపాయమైనది. పుట్టినప్పటి నుండి బిడ్డలకు వాడవచ్చును.

బిడ్డల ఉత్తమమైన మిత్రమగు—నర్సు హార్వేస్ మిక్శ్చర్ కొరకు మీ మందుల దుకాణములో అడగండి.

సోల్ ప్రొప్రయిటర్లు: ఓ. స్ట్రాట్ అండ్ కంపెనీ, లిమిటెడ్.. ఇంగ్లండ్.

దొరకుచోటు: మేసర్సు: దాదా అండ్ కంపెనీ, 86 నైటియస్ స్ట్రీట్, పి. టి. మద్రాసు.

మేసర్సు: మాలిక్ & హక్, విక్టోరియారోడ్డు, కరాచీ. మేసర్సు: కెంప్ & కం. లి. బొంబాయి, కలకత్తా, ఢిల్లీ.